www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 142 | గురువారం | 20, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా..

**తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు**

- పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి19(వార్త వేదిక సూర్య):** ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే.... అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలను కుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ. 36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ.. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మీ పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ. 5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పు కొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు.

ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు.

మిగతా 2లో..

## బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంతంటే..

వ్యవసాయ శాఖకు - రూ. 24,439 కోట్లు
పశుసంవర్ధక శాఖకు - రూ. 1,674 కోట్లు
నీటిపారుదల - రూ. 23,373 కోట్లు
అడవులు-పర్యావరణం - రూ. 1,023 కోట్లు
రైతు భరోసా - రూ. 18 వేల కోట్లు
వైద్యారోగ్యం - రూ. 12,393 కోట్లు
విద్యుత్ - రూ. 21,221 కోట్లు
ఉపాధి కల్పన - రూ. 900 కోట్లు
విద్య - రూ. 23,108 కోట్లు
ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ. 11,600 కోట్లు
పారిశ్రామిక రంగం - రూ. 3,525 కోట్లు
పౌర సరఫరాల శాఖ - రూ. 5,734 కోట్లు
హెూంశాఖ - రూ. 10,188 కోట్లు
శాంతిభద్రతలు - రూ. 10,188 కోట్లు

### సంక్షేమం..

స్త్రీ, శిశు సంక్షేమం - రూ. 2,861 కోట్లు
మహిళా, శిశు సంక్షేమానికి - రూ. 2,862 కోట్లు
ఎస్సీ సంక్షేమం - రూ. 40,232 కోట్లు
ఎస్టీ సంక్షేమం - రూ. 17,169 కోట్లు
బీసీ సంక్షేమం - రూ. 11,405 కోట్లు
మైనార్టీ సంక్షేమం - రూ. 3,591 కోట్లు
ఇందిరమ్మ ఇళ్లకు - రూ. 22,500 కోట్లు
గృహజ్యోతి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ కోసం - రూ. 3 వేల కోట్లు

### వివిధ శాఖలకు..

ఆర్ అండ్ బీ - రూ. 5,907 కోట్లు
పర్యాటక రంగం - రూ. 775 కోట్లు
పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి - రూ. 31,605 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి- రూ. 17,677 కోట్లు
హైదరాబాద్ సిటీ డెవలప్మెంట్ - రూ. 150 కోట్లు
చేనేత- రూ. 371 కోట్లు, ఐటీ- రూ. 774 కోట్లు
సాంస్కృతిక రంగం - రూ. 465 కోట్లు



# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

- సీఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు
- సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి19 (వార్త వేదిక సూర్య):** ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్‌కి అభినందన సభ ఏర్పాటు మిగతా 2లో..

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ
- ఎపి అభివృద్ధికి సహకారం అందించాలని వినతి




**న్యూఢిల్లీ,మార్చి19(వార్త వేదిక సూర్య):** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ- అయ్యారు. దిల్లీలో సుమారు 40 నిమిషాల పాటు వీరిద్దరు సమావేశం అయ్యారు. భేటీ అనంతరం బిల్‌గేట్స్‌తో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బిల్ గేట్స్‌తో అద్భుతమైన సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపాం. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించాం. స్వర్ణ మిగతా 2లో..

# హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

- ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత





**హైదరాబాద్,మార్చి19(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగుర వేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు మిగతా 2లో..

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్,మార్చి19(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిశీలిస్తే...డొల్ల అని తేలి పోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిం దని కేంద్ర హోంశాఖ మిగతా 2లో..

# పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

- హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం



**హైదరాబాద్,మార్చి19(వార్త వేదిక సూర్య):** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది.

మిగతా 2లో..



# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

- అధికారంలోకి రాగానే 42% రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం
- ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- ఎమ్మెల్సీ,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్
- బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ సంబరాలు
- నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ
- సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం
- స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చి సంబరాలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**నల్లగొండ,మార్చి19(వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమా, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమ టిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ మిగతా 2లో..

# యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలి ఏర్పాటు

**ఈవోగా ఐఏఎస్ అధికారి - మంత్రి కొండా సురేఖ**



**యాదగిరిగుట్ట, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవాదాయ చట్ట సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పద్దెనిమిది మంది సభ్యులతో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు (వైటీడీ) ఉంటుందని వెల్లడించారు. ఈ బోర్డు పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు చైర్మన్, సభ్యులకు ఎలాంటి జీతభత్యాలు ఉండవని స్పష్టం చేశారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారా జరుగు తుందని మంత్రి తెలిపారు. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారని వెల్లడించారు. వైటీడీ బోర్డు విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చని తెలిపారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద పాఠశాలలను స్థాపించుకోవచ్చని తెలిపారు. గతంలో యాదగిరిగుట్ట భక్తులకు సరైన వసతులు లేవని ఆమె అన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం వసతులను ఏర్పాటు చేసిందని తెలిపారు. యాదగిరిగుట్టను మరింత మెరుగుపరిచేందుకే పాలక మండలిని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏటా రూ. 100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో యూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,మార్చి19(వార్త వేదిక సూర్య):** పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ. 3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. మిగతా 2లో..

- 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం
- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

**హైదరాబాద్,మార్చి19(వార్త వేదిక సూర్య):** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్‌ను హైదరాబాద్‌లో నెలకొల్ప నున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించ నుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబం ధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టుబడుల మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# ట్రెజరీలో లైఫ్ సర్టిఫికెట్ ఈనెల 25 లోపు సమర్పించాలి



చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య): ట్రెజరీ ద్వారా పెన్షన్లు పొందుతున్న అన్ని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు కుటుంబ పెన్షనర్లు , చౌటుప్పల్ ఎస్ టి ఓ పరిధిలోని పెన్షనర్లు లైఫ్ ధ్రువీకరణ పత్రాలను ఈనెల 25లోపు అందజేయాలని చౌటుప్పల్ సబ్ ట్రెజరీ ఆఫీసర్ బొడ్డు శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గెజిటెడ్ ఆఫీసర్ బ్యాంక్ మేనేజర్ లేదా నోటరీ ద్వారా అటెస్టెడ్ పాస్పోర్ట్ సైజ్ ఛాయాచిత్రాలను సరిగా అతికించి లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని అన్నారు. లేనియెడల ఈనెల నుండి పెన్షన్ ఆపివేస్తామని తెలిపారు.

# పేదవారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**తుర్కపల్లి మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్**

తుర్కపల్లి, మార్చి 19(వార్తా వేదిక సూర్య): కామారెడ్డి డిక్లరేషన్ బీసీ కుల గణన ఏర్పాటు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని తుర్కపల్లి మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలల్లోనే 42% బిసి కులగనన, ఎస్సీ



వర్గీకరణ చేసి అసెంబ్లీలో రెండిటికి ఆమోదం తెలిపినందుకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, రాహుల్ గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు .10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కెసిఆర్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపానికి పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎప్పుడు పేదవారికి అండగా ఉంటుందని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీకి సాధ్యమని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, నాయకులు పట్టు నాయక్, ఎలగల వెంకటేష్, గడ్డమీది నిఖిల్ గౌడ్ , రామగొని ప్రవీణ్ కుమార్, సుధాకర్ నాయక్, దేవరుప్పల మల్లేష్ ,ఇంద్ర బాలకృష్ణ, కిషన్, బేతాళ సాయి, తదితరులు పాల్గొన్నారు

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్-2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో ఈ భాగస్వామ్యం మన ప్రజలను శక్తిమంతం చేయడంతో పాటు- ఈ లక్ష్యాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నేను విశ్వసిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.దేశ రాజధాని ఢిల్లీ పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై బిల్‌గేట్స్‌తో చంద్రబాబు చర్చించారు. ఏపీ అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో గేట్స్ ఫౌండేషన్ సహకారంపై కీలక చర్చలు జరిపామన్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై చర్చించామంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి కట్టుబడి ఉన్నామని, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడంలో బిల్‌గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కీలకం కాబోతుందన్నారు. ఏపీ పురోగతికి బిల్ గేట్స్ తన సమయం, మద్దతు ఇచ్చినందుకు బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. 1995 నుంచి బిల్‌గేట్స్‌తో మంచి సంబంధాలున్నాయి.

ఏపీ అభివృద్ధికి బిల్‌గేట్స్ సహకారం అందించడం సంతోషంగా ఉందంటూ పోస్ట్ చేశారు. ఏపీకి రావాల్సిందిగా బిల్‌గేట్స్‌ను సీఎం చంద్రబాబు కోరారు. అమరావతి, తిరుపతిలో పర్యటించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశానుసారం 'మేం ఎంతో మాకు అంత' అన్న విధంగా బీసీలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దేశంలో మొట్టమొదటిసారి ఎస్సీ వర్గీకరణకు శాసనసభలో ఆమోదం తెలిపిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు బీసీల రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణపై మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు.

శాసనసభలో బీసీల రిజర్వేషన్ 42 శాతం, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో ఇకనుంచి ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించడంతోనే నాలాంటి సామాన్య కార్యకర్తకు ఎమ్మెల్యేగా అవకాశం దక్కిందని ఈ సందర్భంగా శంకర్ నాయక్ తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య మాట్లాడుతూ శాసనసభలో ఈ రెండు బిల్లులకు ఆమోదం తెలపడంతో అణగారిన వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లులు ఆమోదింప చేశారని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,దామోదర రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గండి చెరువు



వెంకన్న గౌడ్, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్,కత్తుల కోటి, పోలే జయ కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పాదం అనిల్, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, పిల్లి రమేష్ యాదవ్, పెరిక హరిప్రసాద్, వజ్జ రమేష్ యాదవ్, నాగేశ్వర్ రావు,కిన్నర్ అంజి, తోల కొప్పుల గిరి,సైదిరెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయ పడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కీ అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్‌గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# హైకోర్టులో సిఎం రేవంత్,కెటిఆర్‌లకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

(మొదటి పేజీ తరువాయి)

సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం. అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్మలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# పేదలవి కాదు.. పెద్దల ఇళ్లు కూల్చండి

(మొదటి పేజీ తరువాయి)

మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

# ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ-ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టి- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూకి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టి కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా..

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183







## మాజిద్ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్

సికింద్రాబాద్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
బౌద్ధనగర్ డివిజన్ పరిధిలో ఉన్న మాజిద్ కమిటీ సభ్యులతో వార్డ్ కార్యాలయంలో గురువారం స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.... మీకు ఏమైనా సమస్య ఉన్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం గవర్మెంట్ నుంచి రంజాన్ తోఫా దరఖాస్తులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

సికింద్రాబాద్,మార్చి 19(వార్తా వేదిక సూర్య): కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ఇందిరానగర్ రోడ్ నెం 3లో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను బుధవారం వివిధ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 70 లక్షల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు త్వరగా



పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, ఎ ఈ కౌశిక్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బిజెఎంసి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర

గండిపేట్,మార్చి 19(వార్తా వేదిక సూర్య):
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. అందులో భాగంగా బుధవారం పరీక్షా కేంద్రాల వద్ద ఫర్నిచర్లు, కాంపౌండ్ వాల్స్, విద్యుత్, తాగునీరు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్ల సమస్యలపై దృష్టి సారించారు.



ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, భవాని మోడల్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్, ఎస్ఎంపి మోడల్ స్కూల్, ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ స్కూళ్లలో ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా పరీక్షలు రాసే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో అన్ని పాఠశాల కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు ఏ ఇబ్బందులు ఎదురైనా వెంటనే సిబ్బందికి తెలియజేయాలని పరిష్కారానికి అందుబాటులో ఉంటామని వెల్లడించారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

గండిపేట్,మార్చి 19(వార్తా వేదిక సూర్య): మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణకు చట్టబద్ధత వచ్చిందని ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ల గారి గణేష్, పెద్దపులి కృష్ణలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం నేడు ఫలించడంతో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాదిగలు వెనుకబడి పోతున్నారని, ఇది గుర్తించిన మందకృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా నిర్విరామ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామేశ్వరం నరసింహ, నరేందర్, పెద్దపులి శంకర్, లింగంపల్లి దేవదాస్, డప్పు రాకేష్, హెచ్ బిక్షపతి, సి గోపాల్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.



# ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ

**- ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్పోర్ట్ రంగం కార్యదర్శి కాలే రాజు**

గండిపేట్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్పోర్ట్ రంగం కార్యదర్శి కాలే రాజు అన్నారు. రాజేంద్రనగర్ మండలం అరాంఘర్ చౌరస్తాలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్పోర్ట్ రంగం కార్యదర్శి కాలే రాజు అధ్యక్షతన ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24 న ఢిల్లీలో ఉన్న పార్లమెంటు భవన్ ముట్టడి కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలంలో ఉన్న ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ అధిక సంఖ్యలో వెళ్లి ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు



చేయాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ రూ.10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం, 2019 మోటార్ వెహికల్ వాహన చట్టం సవరణ చేయాలన్నారు. ట్రాఫిక్ వేధింపులు అధిక ఛానల్లో రద్దు చేసి వేధింపులు అరికట్టాలన్నారు. భారతీయ న్యాయ సంతతి చట్టం సవరణ చేయాలన్నారు. అందులో డ్రైవర్లు ఎలాంటి తప్పు లేకున్నా యాక్సిడెంట్ అయితే 20 గల తప్పిదం చూడకుండా డ్రైవర్ పైన మోపి విధంగా ఆ చట్టంలో (106) (1)(2)సెక్షన్ ను ఉపసంహారిం చాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు సంక్షేమ అందిస్తున్న రూపంలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇతర ఆర్టీసీ అప్పు మొత్తం ప్రభుత్వమే భరించాలన్నారు. అలా కాకుండా ఆర్టీసీ సమస్య మీద రుద్దుతుందన్నారు. వెంటనే దాన్ని వెనక్కి తీసుకొని ప్రభుత్వమే అప్పు మొత్తం భరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలన్నారు. ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను తీసుకురాకూడదన్నారు. అలాగే ఆటో క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీయూ యాప్ తీసుకురావాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన డ్రైవర్ల అందరికీ రుణభృతి సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఈ నెల 21వ తేదీన రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు ఇందిరాపార్కు ధర్నాకు అధిక సంఖ్యలో ట్రాన్స్పోర్ట్ కార్మికుల పాల్గొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇమ్రాన్, జాంగిర్, హుస్సేన్, వినోద్ నాయక్, రాజు, వెంకటేష్ గౌడ్, నరసింహ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారమే ధ్యేయం

**బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల**

గండిపేట్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటామని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ బిఆర్సి ప్రాంతంలోని సాయి చంద్ర కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ప్రధానంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలి, నానక్ రామ్ గూడ రాకపోకలకు సాయి చంద్ర కాలనీలో ఉన్న రెండు రోడ్లను ఉపయోగిస్తున్న కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొందన్నారు. దీంతోపాటు రోడ్ ఫేసింగ్ లో ఉన్న ఇళ్ల నుంచి ప్రజలు బయటకు



రావాలంటే జంకుతున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలన్నారు. కాలనీలో రెండు పార్కులు ఉన్న నిర్వహణ లేక పార్కులు నిరుపయోగంగా మారాయని అన్నారు. పుప్పాలగూడ స్మశాన వాటిక పక్క నుంచి బిఆర్సికి వచ్చే రోడ్డు సక్రమంగా లేదని దీంతో ప్రమాదాలు తీవ్రమయ్యాయన్నారు. స్మశాన వాటిక పక్కన జలమండలి వారు ఎమ్మెల్డి రిజర్వాయర్ నిర్మించినప్పటికీ సాంకేతిక కారణాలతో వాడుకలోకి తేవడం లేదన్నారు. అంతే కాకుండా పుప్పాలగూడలో దోబీ ఘాట్ అభివృద్ధి సరిగా జరగలేదని అన్నారు. రాత్రి వేళల్లో వీధి కుక్కల బెడద తీవ్రమైందని వీధి కుక్కల సంరక్షణ కోసం షెల్టర్ హోమ్ నిర్వహించాలని, స్థానికులు సమస్యలను బిఆర్ఎస్ నాయకులకు వివరించినట్లు తెలిపారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, గుట్టమీది నరేందర్, గోరుకంటి విటల్, సంఘం దిలీప్, యాలాల కిరణ్, భానుచందర్, సుమనలిని, రమణమూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు మాటలు, నిక్కృష్టపు ఆరోపణలు మానుకోవాలి

- **ఎల్.బి.నగర్.నియోజకవర్గ మహిళా బిఆర్ఎస్ అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి.**
- **ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతపై నిక్కృష్టపు ఆరోపణలు మానుకోవాలి.**
- **బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లది అసంబద్ధ సంబంధం.**
- **కలెక్షన్ కింగ్‌లుగా మారిన బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు.**
- **కాంగ్రెస్ ఇన్‌చార్జి చేతిలో కీలుబొమ్మలు బీజేపీ కార్పొరేటర్లు.**
- **బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్ల తోలు బొమ్మలాట తతంగం ప్రజలకు తెలుసు.**



ఎల్ బి నగర్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై నిక్కృష్టపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్,బీజేపీ కార్పొరేటర్లపై ఎల్.బి.నగర్ నియోజకవర్గ మహిళా భారస అధ్యక్షురాలు ఆలేటి రంగేశ్వరి మండిపడ్డారు.ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై బురద జల్లడమే ప్రధాన అజెండాగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు.కార్పొరేటర్లుగా గెలిచినప్పటి నుంచి ఒక్కటంటే ఒక్క పని కూడా సొంతంగా చేయించలేని వెన్నెముక లేని బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రజల దృష్టి మరల్చడానికి ఎమ్మెల్యేపై అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారన్నారు.సిద్ధాంతపరంగా పూర్తి వైరుధ్యాలున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీల కార్పొరేటర్లు ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మాత్రం చెట్టాపట్టాలు వేసుకోవడంలోని మతలబు ఏమిటో నియోజకవర్గ ప్రజలకు తెలుసునన్నారు.

ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవమున్న సుధీర్‌రెడ్డిపై అనవసరపు ఆరోపణలు చేస్తే తామేదో పెద్దవాళ్లము అయిపోతామనుకోవడం బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్ల అవగాహన లేమికి నిదర్శనమన్నారు.తమ అసమర్థతను కప్పిపుచ్చు కోవడం కొరకు ఎమ్మెల్యేపై అనవసరపు ఆలోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కనుసన్నల్లో పని చేస్తున్న బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్ల తతంగాన్ని మొత్తం నియోజకవర్గ ప్రజలు గమనిస్తు న్నారని, సమయం వచ్చినపుడు కర్రు కాల్చి వాత పెడతారన్నారు. ప్రజా సేవను మరచిపోయిన బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు కలెక్షన్ కింగ్‌లుగా మారిపోయారన్నారు.తమ తమ డివిజన్‌లలో ఎక్కడ కొత్తగా ఇల్లు నిర్మించాలన్నా కార్పొరేటర్లకు తాయిలాలు ముట్టజెప్పాల్సిందే నన్నారు. కార్పొరేటర్ల చేయి తడపనిదే ఇటుక పెట్టే పరిస్థితి లేద న్నారు. ఒక మహిళా కార్పొరేటర్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటుందో ఆమెకే తెలియదన్నారు.దాదాపు నాలుగు సంవత్సరాల కాలంలో ముచ్చటగా మూడు పార్టీలు మారిన గొప్ప మహానటి ఈమే. వానాకాలం, ఎండాకాలం,చలికాలం మాదిరిగా ఆ మహిళా కార్పొరేటర్‌కు మాత్రం ప్రత్యేకంగా ఎన్నికల కాలం ఉంటుందన్నారు. మహిళను కాబట్టే తనను అవమానిస్తున్నారని చీటికి మాటికి గగ్గోలు పెట్టే సదరు మహిళా కార్పొరేటర్ చేసే పనులు మాత్రం సిగ్గుచేటన్నారు.

ప్రతీ విషయంలో తన సామాజిక వర్గాన్ని తెరమీదకు తెచ్చే మహిళా కార్పొరేటర్ చేసే పనులు ఎలాంటివో ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని రంగేశ్వరి సూచించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి చేతిలో కీలు బొమ్మల్కైన బీజేపీ,కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆడుతున్న తోలు బొమ్మలాట తతంగం మొత్తాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆకాశంపై ఉమ్మి వేస్తే తమ మీదనే పడుతుందనే విషయాన్ని గుర్తెరిగి,ఇప్పటికైనా శిఖర సమానుల్కైన సుధీర్‌రెడ్డిపై అనవసరపు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లకు సూచించారు.లేదంటే ప్రజల చేతిలో ఛీత్కారానికి గురికాక తప్పదని రంగేశ్వరి హెచ్చరించారు.

# శాస్త్ర విజ్ఞానంపై అవగాహనను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ**

గండిపేట్,మార్చి 19(వార్తా వేదిక సూర్య):
విద్యార్థి దశ నుంచే అనుభూతులు కల్పిస్తూ శాస్త్ర విజ్ఞానంపై అవగాహనను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ అన్నారు. ఉపాధ్యాయులు మహేశ్వర్, మమత, యాదమ్మ, లక్ష్మిల ఆధ్వర్యంలో విద్యార్థులు అంతరిక్ష యాత్రికులు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమికి తిరిగి వచ్చిన దృశ్యాలను ఆసక్తిగా తిలకించారు.

ఈ కార్యక్రమం విద్యార్థులకు అంత రిక్ష ప్రయాణాల గురించి అవగాహన కలిగించడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, అంతరిక్ష యాత్రికులుగా ఎదగా లనే ఆసక్తిని పెంచిందన్నారు. విద్యార్థులు ఈ గొప్ప ఘట్టాన్ని ప్రత్యక్షంగా



వీక్షించేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఇలాంటి అరుదైన సందర్భాలను ప్రత్యక్షంగా చూడడం విద్యార్థుల్లో విజ్ఞానపిపాసను పెంచుతుందన్నారు. భవిష్యత్తులో వారు శాస్త్రసాంకేతిక రంగంలో ఉన్నతస్థాయికి చేరేలా ప్రోత్సాహం అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు.

విద్యార్థులు సైతం తమ భావాలను తెలియజేస్తూ, అంతరిక్ష యానం, శాస్త్ర సాంకేతికతలపై మరింత తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

# మైలార్దేవ్‌పల్లి డివిజన్లో పార్కుల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

గండిపేట్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పలు పార్కులను అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం సర్కిల్ పరిధిలోని అర్బన్ బయోడైవర్సిటీ హార్టికల్చర్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా పార్కులను అభివృద్ధి చేసేందుకు సిబ్బందితో సుదీర్ఘ చర్చలు జరిపామన్నారు. ప్రధానంగా పద్మశాలిపురం పార్క్, సారథి యూత్ క్లబ్ జిహెచ్ఎంసి పార్క్, హనుమాన్ దేవాలయం కళ్యాణ మండపం పార్క్ పనులపై చర్చ జరిగినట్లు వివరిం చారు. సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభ మయ్యేలా చూస్తానన్నారు. అన్ని పార్కులకు కావలసిన సదుపాయాలను కల్పించి పార్కులో



సుందరీ కరణపై దృష్టి పెడతామన్నారు.

ఈ కార్యక్రమంలో బయోడైవర్సిటీ రాజేంద్రనగర్ సర్కిల్ మేనేజర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

- **వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ యాదవ్**

ఎల్ బి నగర్ మార్చ్ 19(వార్త వేదిక సూర్య):
ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధి లోని వనస్థలిపురం డివిజన్ చింతలకుంట నివాసి బి.యాదయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స చేపించాలని వనస్థలిపురం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహా యాదవ్‌ని సంప్రదించారు వారు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ సహకారంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద LOC ద్వారా 3,00,000/- రూపాయలు మంజూరు చేయించి, బుధవారం సీఎం సహాయ నిధి LOC పత్రాన్ని బి.యాదయ్యకి వనస్థలిపురం డివిజన్ ఆఫీసులో అధ్యక్షులు కుట్ల నర్సింహ యాదవ్ అందజేశారు.



# నేడు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అగ్నిగుండాలు

మోత్కూరు, మార్చి 19(వార్తా వేదిక సూర్య):
మోత్కూరు పట్టణంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్టాత్మకంగా అగ్నిగుండాలు మహోత్సవం గురువారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. పవిత్రమైన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ కోరారు. ఈ మహోత్సవం సందర్భంగా భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.



# పకడ్బందీగా ఆహార భద్రత నిబంధనలు అమలు చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** జిల్లాలో ఆహార భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్ వీరారెడ్డి అధ్యక్షతన అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్.మరియు జిల్లా అధికారులతో కలిసి డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేశారు అదనపు కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలో ప్రజలకు అందించే ఫుడ్ విధానాలపై ఈ కమిటీ విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకుంది ప్రజలకు, ఆహారం అందించే హొటల్లలోను, హాస్టల్లోనూ పాఠశాలలలోనూ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలోనూ పాల కేంద్రాలలోనూ బేకరీలలోనూ, స్వీట్ హౌస్లలోనూ ఇతరత్ర కేంద్రాలలో అందించే ఆహార పదార్థాలలో ఎలాంటి కల్తీ జరగకూడదని రంగులను కానీ. నాణ్యత లోపించిన పదార్థాలను కానీ, నూనెలను కానీ, కుళ్లిపోయిన పదార్థాలను కానీ, కల్తీ అయిన పాలను కానీ, కల్తీ అయిన సీట్లను కానీ కూరగాయలకు రంగులు అద్దడం కానీ చేసిట్లయితే చట్టరీత్యా తప్పక శిక్ష అనుభవించాల్సి వస్తుందని ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా ఆరోగ్యవంతమైనవిగా శుభ్రమైనవిగా నాణ్యమైనవిగా అందించాలి. ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని ఆర్గానిక్ ఫుడ్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు దాని వైపు మొగ్గు చూపాలని ప్రజలు ఆ పంటలను అత్యధికంగా పండించుటకు ప్రయత్నించాలని ఆహారం కల్తీ వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు రోగాలు వస్తున్నాయి. కాబట్టి ప్రజలకు అందించే ఏ తిను పదార్థాలైనా కల్తీ లేకుండా నాణ్యమైనవిగా శుభ్రమైనవిగా ఆరోగ్యవంతమైనవిగా అందించాలని లేనిచో వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అందరి సమిష్టి బాధ్యత, సురక్షిత ఆహారం అందించడంలో అధికారులు అందర సమన్వయంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సేఫ్టీ అధికారి స్వాతి, సుమన్ కళ్యాణ్, బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, వ్యవసాయ అధికారి గోపాల్, డిప్యూటీ సివిల్ సప్లై అధికారు లు రోజా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - వలిగొండ ప్రైమరీ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు వలిగొండ మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓపి రిజిస్టర్ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు. సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలి

## సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఇక్బాల్






**ఆలేరు, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** బుధవారం రోజున సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆలేరు పెద్ద వాగుపై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిధిలావస్థకు చేరిందని గతంలో అనేకసార్లు ఈ బ్రిడ్జి పై ప్రమాదాలు జరిగి అనేకమంది వికలాంగులుగా మారారని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ మన పాలకులు ఆలేరు పెద్దవాడి పై బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఆలేరు పట్టణానికి శివారు న ఇరుకు బ్రిడ్జి వల్ల పట్టణ వ్యాపార సముదాయాలు పెరగడం కోసం ఈ బ్రిడ్జి ఆటంకంగా ఉందని ఆలూరు పట్టణానికి పెద్ద వాగు ముగింపు ప్రాంతంగా నిలిచిపోయిందని వివిధ గ్రామాల నుండి ఆలేరు పట్టణానికి వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి దాటడం కోసం అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు బ్రిడ్జికి అవతల ప్రభుత్వ ఆసుపత్రి ఎంపీడీవో కార్యాలయం వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలకు వెళ్లేవారు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని అన్నారు వృద్ధులు వికలాంగులు ఈ బ్రిడ్జి దాటాలంటే ప్రాణగండం గా ఈ బ్రిడ్జి తయారైందని ఆయన అన్నారు.

సిపిఎం పోరుబాట సందర్భంగా ప్రజా సమస్యలను పరిష్కారం కోసం సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ఎన్నికల సందర్భంగా ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఇక్కడ ప్రజలకు హామీ ఇచ్చారని వెంటనే ఐలయ్య గారు ప్రభుత్వంతో మాట్లాడి పెద్ద వాగు పై బ్రిడ్జిలు వెడల్పు చేయడం కోసం నిధులు వెచ్చించే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ చెక్క పరశురాములు మోరిగాడి లక్ష్మణ్ ఎండి మతిన్ యాసారపు ప్రసాద్ ఎండి ఖలీల్ మాదాను నవీన్ కటకం సుదర్శన్ ఎండి అమీర్ బర్ల సిద్ధులు ఘనగాని రాజు గాడి పెల్లి ప్రశాంత్ మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్లో చేనేతను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్



**మోత్కూరు మార్చి 19 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామని,అనేక వాగ్దానాలలో అధికారం వచ్చిందని నేడు బడ్జెట్ చేనేత పూర్తిగా విస్మరింధని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ ఆరోపించారు. బుధవారం నాడు ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ చేనేత పవర్ లూమ్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి నిధులను కేటాయిస్తా మని చెప్పారన్నారు .రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న సిరిసిల్ల వరంగల్ మల్కాపూర్ గుండ్ల పోచంపల్లి టెక్స్టైల్ పార్కుల అభివృద్ధితోపాటు కొత్తగా జగిత్యాల, నారాయణపేట, భువనగిరిలో మెగా పవర్లూమ్ క్లస్టర్ ఏర్పాటు, ప్రభుత్వ రంగ సంస్థలకు కావాల్సిన వస్త్రాలను మన రాష్ట్రంలోని కార్మిక ద్వారా ఉత్పత్తి చేయిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయటం లేదన్నారు.చేనేత పవర్ లూమ్ పరికరాలను 90 శాతం సబ్సిడీపై అందిస్తామని,చేనేత ఉత్పత్తులను ఈ కామర్స్ లతో అనుసంధానం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి నేతన్నలకు హామీ ఇచ్చిందన్నారు. చేనేత కార్మికులకు రెండు లక్షల ఋణ మాఫీ ఇవ్వకుండా లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిందని కానీ ఈ బడ్జెట్లో ఆ ఊసే లేదన్నారు.

చేనేత ,పవర్ లూమ్ పరిశ్రమ, కార్మికులను అభివృద్ధి చేస్తామని ఇచ్చిన ఇన్ని హామీలు అమలు నోచుకోవాలంటే 2000 కోట్ల రూ.. కేటాయించాల్సిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో 371 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకున్నదని విమర్శించారు.. 371 కోట్ల రూపాయల కొద్దిపాటి బడ్జెట్ లో ఏ విధంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు ఓట్లు,సీట్లు, అధికారం కోసం హామీలను ఇవ్వడమే తప్పా కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమం పథకాల ద్వారా అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ,ఈ బడ్జెట్లో కేటాయింపులను చూస్తే అర్థమైవుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి కార్మికులకు ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడిన నేతన్నల సంఖ్య మూడు పదులు దాటిందని వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది కార్మికులు ఉపాధి లేక కుటుంబాలను వదిలి వలసలు పోయారని ,ఇటువంటి దారుణ పరిస్థితిలో ఉన్న కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం లేకుండా బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమన్నారు. చేనేత, పవర్ లూమ్ పరిశ్రమలకు కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా బడ్జెట్ లో మార్పు చేయాలని లేని యెడల ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అసెంబ్లీలో బీసీ బిల్లు, ఎస్.సి.వర్గీకరణపై ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తూ

# ముఖ్యమంత్రి, మంత్రుల,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**మోత్కూరు, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** బడుగు ,బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన చేయడంతో పాటు అసెంబ్లీలో బీసీ బిల్లు, ఎస్. సి.వర్గీకరణ చేసి యువ వికాసం ద్వారా 3లక్షల రుణాల బిల్లును ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ బుధవారం నాడు మోత్కూరులో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని బిసి కులఅణాన , బీసీ బిల్లు , ఎస్.సి వర్గీకరణ పై రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టడం పట్ల బడుగు బలహీన వర్గాలకు, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను కల్పిస్తుందన్నారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఓటు బ్యాంక్ గా చేసిందని, కానీ..నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు కల్పించిదన్నారు.ఈ కార్యక్రమంలో మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు అన్నేపు పద్మ, స్థానిక బయ్యని రాజు, సుంకిశాల అనిల్, గుండు శీను నేత, పల్లపు సమ్మయ్య, సుదగాని పాండు, పొలినేని అనందమ్మ, ఎడ్ల భగవంత్ పేలపూడి మధు బుర్ర యాదయ్య, పొలినేని స్వామి రాయుడు, కోమటి మత్స్య గిరి, బోల్లెపల్లి సీతయ్య, జాహంగీర్ తదితరులు పాల్గొన్నారు.







# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - మండల విద్యాధికారి పి.ప్రభాకర్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మండల విద్యాధికారి పి. ప్రభాకర్ ఆకాంక్షించారు . బుధవారం మండలంలోని జూలూరు ఉన్నత పాఠశాల లో జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా రాణించాలని కోరారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి . పోచంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం . 2024 -25 ఎస్ఎస్సి బ్యాచ్ వీడ్కోలు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ యాకరి రేణుక నర్సింగ్ రావు , పోచంపల్లి జడ్పీహెచ్ఎస్ ఏ ఏ పీ ఎస్ చైర్పర్సన్ వనం అనూష, పాఠశాల హెడ్మాస్టర్ రాజిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు


**భూదాన్ పోచంపల్లి,మార్చి 19(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ అసెంబ్లీలో బీసీలకు 42 శాతం,ఎస్సీ 18 శాతం, ఎస్టీ లకు 12 శాతం రిజర్వేషన్లు ప్రకటించి అసెంబ్లీలో ఆమోదింపజేసి బిల్లులను పార్లమెంట్ పంపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్



యాదవ్ , భారత లవ కుమార్ లు కృతజ్ఞతలు తెలిపారు . విద్యా వైద్య ఆర్థిక రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు . ఈ కార్యక్రమంలో దేశ్ముఖి గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల శంకర్ యాదవ్, కనమో ని శంకర్, ఇట్ట మో ని మహేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి సిపిఎం ఆర్థిక సాయం

**ఆత్మకూరు (ఎం),మార్చి 19(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు రాగటి ఆదినారాయణ గౌడ్, ఇటీవల మృతి చెందాడు, మృతుని కుటుంబానికి, సిపిఎం మండల కమిటీ



ఆధ్వర్యంలో 5000, వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, సంతాపాన్ని సానుభూతిని తెరిపి, ఆదినారాయణ గౌడ్ చిత్రపటానికి జోహార్ అర్పించారు, ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, మండల కార్యదర్శి వేముల బిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు, చెరుకు మల్లేశం గౌడ్,సీనియర్ జర్నలిస్ట్ ఎలిమి నేటి నగేష్ తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, రాగటి నరసింహా గౌడ్, రచ్చ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 19-03-2025, బుధవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 14,05,339/-**

**శ్రీ స్వామి వారికి 800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 40,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,08,700/- |
| కైంకర్యములు | - | 10,300/- |
| సుప్రభాతం. | - | 4,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 83,700/- |
| వ్రతాలు | - | 70,400/- |
| వాహన పూజలు | - | 5,200/- |
| VIP దర్శనం | - | 60,000/- |
| ప్రచారశాఖ | - | 10,100/- |
| పాతగుట్ట | - | 16,030/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,10,000/- |
| యాదఋషి నిలయం | - | 36,492/- |
| సువర్ణ పుష్పార్చన | - | 32,548/- |
| శివాలయం | - | 6,400/- |
| శాశ్వత పూజలు. | - | Nill/- |
| పుష్కరణి | - | 650/- |
| ప్రసాదవిక్రయం | - | 6,23,920/- |
| లాకర్స్ | - | 120/- |
| అన్నదానం | - | 25,879/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | Nill/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మోత్కూరు, మార్చి 19 (వార్త వేదిక సూర్య) :** సర్పంచుల పాలన ముగిసి 15 నెలలు కావస్తున్నాపటికి స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించక పోవడంతో గ్రామాలలో సమస్యలు పేరుకుపోయ యని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. బుధవారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాటలో భాగంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రత్యేక అధికారి "కీర్తి"కి వినతి పత్రాన్ని అందజేశారు. పాటిమట్ల గ్రామంలో ఎస్సీ కాలనీ అనుకోని ఉన్న బృందావన్ కాల్వ చెత్త కంప చెట్లతో ప్లాస్టిక్ వ్యర్థాలతో కూరుకు పోయిందని, గ్రామంలోని రైతు వేదికలో నీటి వసతి, వాష్ రూమ్, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. వృద్దులు, వికలాంగులు, కొత్త పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారనిప్రభుత్వం దరఖాస్తులు అవకాశం ఇవ్వకపోవడం దారుణమన్నారు .ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లను రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, ,కురిమేటి యాదయ్య,, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య,,అన్నవరం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

**మోత్కూరు, మార్చి 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను స్పెషల్ ఆఫీసర్ జిల్లా పశువైద్యశాఖాధికారి డా.పి.జానయ్య ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల, కళాశాలలలో ఉన్న స్టోర్ రూమ్, వంటగదులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి




భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

అదే విధంగా పదోతరగతి విద్యార్థులకు పరీక్షల కిట్‌లను అందించి. ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఐ.శారద, వైస్ ప్రిన్సిపల్ యన్.వెంకటస్వామి అధ్యాపకులు పాల్గోన్నారు.

## రామలింగేశ్వరుని కల్యాణ పీఠాన్ని బహుకరించిన సతీష్

**మోత్కూరు, మార్చి 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర స్వామి



కళ్యాణ మహోత్సవానికి కల్యాణ పీఠాన్ని స్థానిక యువకుడు, (అభినయ కళా సమితి ఉపాధ్యక్షుడు) దొంతోజు సతీష్ చారి తయారుచేసి అద్భుతమైన ప్రభతో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఆలయ కమిటీ సభ్యులకు అందించారు దేవుని పీఠాన్ని అందించిన .సతీష్ ను ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే సామేల్ రాక

**మోత్కూరు, మార్చి 19 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 20 ( గురువారం నాడు) స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ ఉదయం 10 గం.లకు విచ్చేస్తు న్నారని ఆలయ కమిటీ ఛైర్మన్ గుండగోని రామచంద్రు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం మండలంలోని పాటిమాట్ల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసే కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.



## ఘనంగా వీడ్కోలు సమావేశం

**ఆత్మకూర్ (యమ్),మార్చి 19(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 2024-2025 బ్యాచ్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఈ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీమతి శైలజ విద్యార్థులకు మోటివేషన్, కెరీర్ గైడెన్స్ ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానో పాధ్యాయులు, యమ్ ఇ ఓ కే మహదేవ రెడ్డి పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ, బాగా చదివి,మంచి ఫలితాలు సాదించాలని, విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థానాల్లోలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# చేనేతకు రాష్ట్ర బడ్జెట్‌లో మొండి చెయ్యి

### చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు



**మోత్కూరు,మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చేనేత పరిశ్రమ పరిరక్షణ , కార్మికుల ఉపాధి, సంక్షేమ పథకాల అమలుకు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించ వల్సి ఉండగా కేవలం 371 కోట్లు మాత్రమే నిధులను కేటాయించి కార్మి కులకు మొండి చెయ్యి చూపిందని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేత కార్మికులందరికి ఉపాధికల్పిస్తామని, రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులందరికీ చేనేత కార్మికుల ద్వారా వస్త్రాలు ఉత్పత్తి చేయించి మెరుగైన ఆదాయం పొందేలా చర్యలు తీసు కుంటామని వాగ్దానం చేసిందన్నారు.నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు గాలికి వదిలివేయడంతో ఉపాధి కోల్పోతూ చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు నేతన్న బీమా, నేతన్న భరోసా, నేతన్న పొదుపు, పథకాలను పునర్ ప్రారంభిస్తామని ప్రకటనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం, సర్వేల పేరుతో కాల యాపన చేసి, కార్మికులను ఇబ్బందు లకు గురి చేస్తూ, లబ్ధిదారులను తగ్గించే కుట్రచేస్తుందని ఆరో పించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పుడు ప్రకటనలతో కార్మికులను మభ్యపెట్టె ప్రయత్నం చేస్తుంద న్నారు.చేనేత కార్మికులకు ఉపాధి, సంక్షేమ పథకాల అమలు, చేనేత పరిశ్రమ రక్షణకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2,000కోట్ల కేటాయించవల్సి ఉండగా కేవలం 371 కోట్లు మాత్రమే కేటాయించి చేనేత కార్మికులను మరోసారి మోసం చేసిందని విమర్శించారు.ఇప్పటికైనా చేనేతకు కేటా యించిన బడ్జెట్‌ను సరిచేసి రూ.2000 వేల కేటాయించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇంద్ర పాలనగరం ఉన్నత పాఠశాలను
# ఆకస్మిక తనిఖీ చేసిన డీఈఓ

**రామన్నపేట,మార్చి 19(వార్తా వేదిక సూర్య):** ఇంద్రపాల నగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ కే సత్యనారాయణ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు పాఠశాలలోని వివిధ తరగతి గదులను మరియు వంటశాలను తనిఖీ చేశారు. మరియు 10వ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసం అనేక సలహాలు ఇచ్చారు మరియు 21 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల కొరకు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు హాల్ టికెట్లు మరియు ఇతర సామాగ్రిని ఇతర సామాగ్రిని తన చేతుల మీదుగా అందజేశారు.

తదుపరి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల అభివృద్ధి గూర్చి పలు విషయాలను చర్చించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ముందస్తుగా పదవ తరగతి సిలబస్ ను ప్రారంభించాలని సూచనలు చేశారు. అనంతరము పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులచే




గ్రూప్ ఫోటోను దిగారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే వైద్య బృందం వారు తెచ్చిన కళ్లజోళ్లను విద్యార్థులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో డి ఈ ఓ గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శేఖర్ , సీనియర్ ఉపాధ్యాయులు ఎన్ నిర్మల, మేరి ,అల్వాల్ రెడ్డి , కే శ్రీనివాస్ రెడ్డి ,అశోక్ , మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆత్మకూర్ (యం),మార్చి 19(వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలో భువనగిరి - మోత్కూర్ ప్రధాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మహా జననేత వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలా భిషేకం, స్వీట్ల పంపిణి సంబరాల కార్యక్రమాలు నిర్వహిం




చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్స రాలుగా మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలు పెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించడం జరిగింది. నిన్న తెలంగాణ అసెంబ్లీలో గౌరవ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి లిఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించదగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏదేమైనా వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే ఈ జాతికి ఫలాలు అందాయని ఫలాలు అందుతున్నాయని అంత గొప్ప మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయనకు మాదిగ జాతి పక్షాన పాదాభి వంద నాలు తెలియజేస్తూ జాతీ యావత్ మందకృష్ణ మాదిగ అన్నకు రుణపడి ఉందని కొనియాడారు. ఉద్య మంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు జాతీ రుణపడి ఉంటుందని అన్నారు. అదేవిధంగా గత 30 ఏళ్లుగా మా జాతి ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారవేత్తలకు,రాజకీయ నాయకులకు, మానవతావాదు లకు, మీడియా పెద్దలకు, సామాజిక వాధులకు మాదిగ దండోరా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు మండల ఇంచార్జ్ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు గురుకు యాదగిరి మాదిగ, గంధమల్ల శివశంకర్ మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, గంధమల్ల గణేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ,బీసి నాయకులు ఆర్ నారాయణ నాయిబ్రాహ్మణ, మైనార్టీ నాయకులు మజీద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల కాంప్లెక్స్ హైస్కూల్‌లో
# ఘనంగా వీడ్కోలు సమావేశం

### విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, కంపాస్ బాక్స్, పెన్నులు బహూకరణ

**యాదాద్రి, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని మునిపంపుల కాంప్లెక్స్ హైస్కూల్ లో 2024-25 ,10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 21మంది పదవ తరగతి విద్యార్థులకు మునిపంపుల సేవా భారతి యూత్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ వారిచే ప్యాడ్ , కంపాస్ బాక్స్‌ల, రెండు పెన్నులు చొప్పున అందించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, సేవాభారతి యూత్‌క్లబ్ ప్రధాన బాధ్యులు మన్నె పద్మారెడ్డిలు మాట్లా డుతూ ఇప్పటివరకు కష్టపడి చదివిన విద్యార్థులు తమ చదువుకు సఫలత చేకూర్చేలా ప్రశాంతంగా ఆలోచించి పరీక్షలు రాయాలని, మంచి మార్కులు పొంది తమ గురు వులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని



భవిష్యత్తులోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. అనంతరం విద్యారులు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ధనమ్మ, న్యాయవాది యాదాసు యాదయ్య, మాజీ ఎంపీటీసీ గాదె పారిజాత, సేవాభారతి సభ్యులు శ్యాం సుందర్, ప్రభాకరా చారి,రామలక్ష్మయ్య, కట్టయాదయ్య ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, తిరుమల రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్,రేవతి, మంజుల, త్రివేణి ప్రసాద్, సరోజ, శ్రీశైలం, రమాదేవి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**మోత్కూరు, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** పదోతరగతిలో విద్యార్థులు ఉత్తమ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని డి.సి.సి.ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మోత్కూరు పట్టణానికి చెందిన సామాజిక సేవకులు పల్లెర్ల కళ్యాణి-వెంకన్నగుప్తా ఆధ్వర్యంలో పెన్నులు కంపాక్స్ బాక్సులు అందజేశారు. సోమి రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధి, సమాజ పురోగతికి కీలకమని విద్యార్థులు ఆ దిశగా మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం దాత పల్లెర్ల కళ్యాణి వెంకన్న గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి విజయాలను అన్నారు. సామాజిక బాధ్యతగా విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 10,116,ద్వితీయ బహుమతి 5,116 తృతీయ బహుమతి 2116 పారితోషకం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్, తౌర్ర ఉప్పలయ్య, అక్కినపల్లి వెంకటాచారి, బత్తిని రామకృష్ణ మర్రి జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు, కోమటి మత్స్య గిరి, గనగాని అనిల్ , బండారు ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు
# ఎంపికైన గురుకుల విద్యార్థిని

### అభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి

**రామన్నపేట,మార్చి 19(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు



హైదరాబాద్‌లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మీ చందన తల్లి దండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే. ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్‌లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టం
# మాదిగల చిరకాల స్వప్నం

### ఏమ్మార్పీస్ మండల అధ్యక్షుడు అదేపు శ్రీనివాస్ మాదిగ

**మోటకొండూరు, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ చట్టబద్దీకరణ వెనుక మంద కృష్ణ మాదిగ కృషి ఎనలేనిది అని ఏమ్మార్పీస్ మండల అధ్యక్షుడు అదేపు శ్రీనువాస్ మాదిగ అన్నారు .ఎస్సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో మోటకొండూరు మండలం లోని ముత్తిరెడ్డిగుడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ




చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ చట్టం అనేది మాదిగల చిరకాల స్వప్నం అని అన్నారు.దానీ కోసం ఏమ్మార్పీస్ ఎన్నో పోరాటాలు నిర్వహించింది అని అన్నారు.బిల్లు ఆమోదం కోసం కృషి చేసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డిగూడెం మాజీ సర్పంచ్ ఆడెపు విజయ స్వామి, నాయకులు గంధమల్ల మధు ,గంధమల్ల పాండు, వేముల యాదగిరి ,చిట్టిగల్ల ఉప్పలయ్య, ఆడెపు నరేష్, గజ్వేల్ స్వామి ,ఆడెపు నరసింహ, కొంగరి మహేష్, గంధమల్ల ఉపేందర్, అడేపు గణేష్, అడేపు సోములు, తదితరులు పాల్గొన్నారు.

# కాటపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య :** గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న బీసీ కులాల జనాభా లెక్కలు మరియు ఎస్సీ వర్గీకరణ వారి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలని చేస్తున్న ఉద్యమాలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లులను అసెంబ్లీలో పెట్టి పాస్ చేయించిన ఘనత మన ప్రజా ప్రభుత్వాన్నిది ఈ విషయాన్ని ఎంతో పట్టుదలగా తీసుకొని శ్రమించి కృషిచేసి కొన్ని లక్షల కుటుంబాలకు ఎంతో చేయూతనిస్తున్నటువంటి మన ప్రజా ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలందరూ అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా కాటేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏను ముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి



ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్నకి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ కి పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి, పచిమట్ల శ్రీనివాస్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్యగిరి , అనంతుల సతీష్ రెడ్డి ,గంధమల్ల నరసింహ, ఎమ్మె కృష్ణ ,పచ్చిమట్ల మహేష్ గౌడ్ ,పచ్చిమట్ల అమరేందర్ గౌడ్ ,ఎండి రహీమ్, పల్లపు కరుణాకర్, గంధమల్ల శ్రీనివాస్, రాజు , బిక్షపతి, కుమార్ రామచందర్ ,పాపయ్య, సుదీర్ ,సురేష్ వినయ్ ,తదితరులు పాలాభిషేకంలో పాల్గొన్నారు






## ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న హమాలీలను
# 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### మార్చ్ 21 చలో హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర మహాధర్నా

**నల్లగొండ టౌన్, మార్చి 19 (వార్తా వేదిక సూర్య):**
ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను, ప్రభుత్వ 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఇందిరా నగర్ గోడౌన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పి.ఎఫ్ ,ఈఎస్ఐ ,ప్రమాద బీమా సౌకర్యం, 50 సంవత్సరాల నిండిన హమాలి కార్మికులకు 6000 రూపాయలు పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఇండ్లు లేని హమాలీలకు భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి కేంద్రం 10 లక్షలు, రాష్టం ఐదు లక్షలు ఇస్తూ హమాలీ నగర్ ల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరుతూ.. మార్చి 21 న ఇందిరాపార్క్ దగ్గర జరుగుతున్న మహా ధర్నాకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ నాయకులు అవుట రవీందర్, తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జేరిపోతుల సైదులు, కార్యదర్శి లింగయ్య ,ఉపాధ్యక్షులు క్యాస రమేష్ ,కోశాధికారి తోర్పునూరి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి స్ఫూర్తి..
# సునీత విలియమ్స్

### ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం

### వ్యోమగాములను స్వాగతించిన ప్రాథమిక పాఠశాల దామెర భీమనపల్లి ఉపాధ్యాయులు విద్యార్థులు

**నల్లగొండ టౌన్, మార్చి 19 (వార్తా వేదిక సూర్య):**
అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకున్న భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్, అమెరికా వ్యోమగామి బుచ్ విల్ మోర్లు క్షేమంగా భూమిపైకి తిరిగి రావడంతో బుధవారం మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానో




పాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం ఉపాధ్యాయులు,వై మంజులత,మీనా కుమారి,అమీనా మరియు విద్యార్థులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం పాఠశాల విద్యార్తిని విద్యార్థులకు అంతరిక్షం అంటే ఏమిటి? 2024 జూన్ 5న వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఎందుకు వెళ్లారు? వారానికి తిరిగి రావాల్సి ఉండగా ఎందుకు రాలేకపోయారు? ఇన్ని రోజులు అక్కడ ఏం చేశారు? అక్కడ వారి ఆహారపు అలవాట్లు,వాతావరణ పరిస్థితులు గూర్చి, ఏ కోర్సులు చదివితే వ్యోమగాములు అవుతారు తదితర అంశాలపై సమగ్రంగా వివరించి అవగాహన కల్పించారు. అలాగే నల్ల బల్ల పై చిత్రాలు గీసి,ట్యాబ్ ద్వారా సునీత విలియం తదితరులు భూమిపైకి ల్యాండ్ అయిన తిరును విద్యార్థులకు చూయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుండే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సునీత విలియమ్స్ గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.

## భారత ఆహార సంస్థలో
# సఫాయి కార్మికులకు సన్మానం

**నల్లగొండ టౌన్, మార్చి 19 (వార్తా వేదిక సూర్య):** మన పరిసరాలను, పని ప్రదేశాలను శుభ్ర పరుస్తూ స్వచ్ఛత కై నిరంతరం శ్రమిస్తున్న సఫాయి కార్మికులకు సత్కరించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యం అని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్





కుమార్ అన్నారు.
సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన స్వచ్ఛత పక్షోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛత ను ఒక పనిగా కాకుండా బాధ్యతగా భావించినపుడే స్వచ్ఛ భారతం సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సంస్థ ఎ జి యం (క్వా సి) డా. రాఘవేంద్ర సింగ్ తో కలిసి వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు కె ఎన్ కె ప్రసాద్ , బిల్లా శ్రీనివాస రావు, కృష్ణవేణి, ఆదిమళ్ళ శంకర్, సుమలత, సుమిత్ , నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండల కేంద్రంలో
# జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీలు


**నల్గొండ, మార్చి 19(వార్తా వేదిక సూర్య):**
ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, తహసిల్దార్ కార్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం స్థాయిలో సాధారణ ప్రసవాలను చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

బుధవారం ఆమె నల్గొండ జిల్లా త్రిపురారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టరు, ఓపి రిజిస్టర్, స్టేరిలైజేషన్ రిజిస్టర్ లను పరిశీలించి సిబ్బంది నూటికి నూరు శాతం హాజరు ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి రోజుకు 40 నుండి 50 మంది వస్తున్నారని తెలుసుకొని ఓపిని పెంచాలని, వచ్చిన ప్రతి పేషెంట్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ,ఏలాంటి రోగులు పి హెచ్ సి కి వస్తున్నారని డాక్టర్ రమావత్ శంకర్ ను అడగగా, షుగర్,బి పి పేషెంట్లు ఎక్కువగా వస్తున్నారని ,ఎల్సిడి, జ్వరంతో బాధపడే కేసులు వస్తున్నాయని డాక్టర్ బదులు ఇచ్చారు. గత నవంబర్ నుండి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో సంభవించిన శిశు మరణాల వివరాలు అడుగగా, నవంబర్లో మాత్రమే ఒక కేసు నమోదయిందని, ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు కాలేదని డాక్టర్ చెప్పారు. ఎన్ని ప్రసవాలు చేస్తున్నారని ప్రశ్నించగా? జనవరి ఫిబ్రవరిలో ప్రసవాలు చేయలేదని తెలుసుకొని పి హెచ్ సి పరిధిలో తప్పనిసరిగా ప్రసవాలు నిర్వహించాలని చెప్పారు.

కొత్తగా పెళ్లయిన వారికి ,గర్భిణీ స్త్రీలకు వారు తీసుకునే పౌష్టికాహారం పై అవగాహన కల్పించే విధంగా ఆశలకు శిక్షణ ఇవ్వాలన్నారు. త్రిపురారం పిహెచ్ సి పరిధిలో ఎలాంటి మాతా మరణాలు లేవని డాక్టర్ కలెక్టర్కు తెలిపారు .ఎన్సిడి, పిసిడి కేసులు,అంబులెన్స్ ఇతర సౌకర్యాలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు.కాగా త్రిపురారం పిహెచ్సి పాతబడిపోయినందున మరమ్మతులు లేదా కొత్త బిల్డింగ్ మంజూరు చేయాలని వైద్యాధికారి కోరగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని తెలిపారు.

ఆ తర్వాత జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రేషన్ కార్డుల కోసం కొత్తగా వచ్చిన దరఖాస్తుల అప్లోడింగ్ ను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలించారు. 135 దరఖాస్తుల కొత్తగా వచ్చాయని ,వాటిలో 5 దరఖాస్తులు అప్లోడ్ చేయడం





జరిగిందని, 75 దరఖాస్తులు పరిశీలన పూర్తి చేశామని తహసీల్దార్ ప్రమీల జిల్లా కలెక్టర్కు వివరించారు. గ్రామాలలో దరఖాస్తు దారులు అందుబాటులో ఉండకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని తెలుసుకొని తక్షణమే వారు అందుబాటులో ఉండే విధంగా టామ్ టామ్ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు .మండలంలో చౌకధర దుకాణాల ఖాళీలు ఉన్నాయని తెలుసుకొని వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో వంటగదిని, స్టోర్ రూమ్ ను తనిఖీ చేసి వంట సరుకులు, కిచెన్, అన్ని శుభ్రంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా వంటామనిషి పోస్ట్ ఖాళీగా ఉందని తెలుసుకుని తాత్కాలికంగా భర్తీ చేస్తామని ఎస్ఓ విజయలక్ష్మి కి తెలిపారు. 8, 10 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. హిందీ, గణితం, సైన్స్ సబ్జెక్టులపై వారికి ప్రశ్నలు వేసి జాబులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక పాపులర్ గురించి, చదువు ప్రాముఖ్యత గురించి చెప్పారు. బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం, పెద్దదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ కూడా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు. కాగా ప్రతిరోజు పి హెచ్ సి కి 30 నుండి 40 మంది వస్తారని, అక్టోబర్లో 80 మంది వరకు పేషెంట్లు వస్తారని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక ,డాక్టర్ శిరీష లు జిల్లా కలెక్టర్ కు వివరించగా ..ఏఎన్ సీ రిజిస్టర్ ,మొదటి మూడు నెలల్లో ఏఎన్ సి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎండాకాలంలో బాలింతలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇచ్చేలా అంగన్వాడీలకు ఇవ్వాలని, పి హెచ్ సి పరిధిలో మాత మరణాల గురించి అడగగా ,గత సంవత్సర కాలంలో ఎలాంటి మాత మరణాలు సంభవించలేదని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,చిన్నపిల్లలకి పౌష్టికాహారం, యాంటీనాటల్ పరీక్షలు, తదితర అన్ని అంశాలపై ఆశాలతో సమీక్షించాలని అన్నారు. పెద్దదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో అబార్షన్ కేసులు ఎక్కువగా ఉన్నాయని గమనించిన జిల్లా కలెక్టర్ ఒక అబర్షన్ పేసెంటుకే .మనిషాతో ఫోన్లో మాట్లాడి రెండుసార్లు అబార్షన్ చేయించుకునేందుకు ఉన్న కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరోసారి అబార్షన్ చేయించుకోవద్దని అవసరమైతే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు .పి హెచ్ సి పరిధిలో యాంటివీనం, ఏఆర్ వి ,విటమిన్ కె వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి డాక్టర్లను అభినందించారు.


జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో విజయ్ కుమారి, కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయం...

- ఘనంగా మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి
- ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం. : సీఐ రాజశేఖర్ రెడ్డి.
- ఆమె స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు : డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి.
- సేవా కార్యకమాల్లో సత్యావతి హాస్పిటల్ భాగస్వామ్యం : డాక్టర్ రాంమనోహర్.
- ఎంవిఎన్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవాలి

**నల్లగొండ టౌన్, మార్చి 19 (వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లగొండ వన్ టౌన్ సీఐ.రాజశేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం నల్లగొండలోని సత్యావతి హాస్పిటల్లో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక నిరుపేద మహిళకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... మల్లు స్వరాజ్యం జీవితమంతా త్యాగాలమాయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆమె చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆమె పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ అభినయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. మల్లు స్వరాజ్యం మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ..సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం





తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధరపోసిన గొప్ప వనిత అన్నారు. మహిళా హక్కులు, ప్రజల హక్కులు, పేదల భూముల కోసం చివరి వరకు జీవించారని గుర్తు చేశారు. స్వరాజ్యం గారూ మూడు సంవత్సరాల కిందట చనిపోయారని, ఆమె పేరుతో ప్రతీ యేటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నల్లగొండ లోని సత్యవతి హాస్పిటల్ సహకారంతో మిర్యాలగూడ కు చెందిన కార్మిక సంఘం నేత నకిరేకంటి అంజయ్య గారి సతీమణి మరియమ్మకు ఇవ్వాళ విజయవంతంగా మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ చేసినట్లు వెల్లడించారు. గొప్ప వ్యక్తుల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోయందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంమనోహర్ మాట్లాడుతూ.. స్వరాజ్యం స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపులు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహ రెడ్డి మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ గారికి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎంబీఏ విజ్ఞాన కేంద్రం తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ మహిళలకు టైలరింగ్ మరియు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ మహిళ మరియమ్మ కుమారుడు మాట్లాడుతూ..మా అమ్మకు ఉచిత ఆపరేషన్ చేయడం జీవితంలో మరచిపోలేమన్నారు. స్వరాజ్యం గారి పేరుతో ఇలాంటి ఉచిత సర్వీస్ చేస్తున్న వారి మనవడు డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి, సత్యవతి హాస్పిటల్ డాక్టర్ రాం మనోహర్, ఎంవిఎన్ ట్రస్ట్ నిర్వహకులకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకుడు పుచ్చకాయల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్సై శంకర్, డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి

### బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం నిర్ణయించాలి

### లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తాం

### సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

**నల్లగొండ టౌన్, మార్చి 19 (వార్తా వేదిక సూర్య):**
ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18,000/ లు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, లేదంటే ఆశాలు సమరశీల ఉద్యమాలకు సిద్ధమవుతారని, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ మేరకు నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని,ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,కనీస వేతనం 18



వేలు పెంచుతామని, కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది. కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఆశాల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నిసార్లు ప్రభుత్వానికి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కనీసం చలనం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రోజుల తరబడి కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఉండాల్సి వస్తుందని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఆశాలు పోరాడుతుంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న హక్కులను కాలరాస్తుందని అన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు ప్రకారం 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ.. కరోనాకాలంలో ఆశాల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాల రాస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆశ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న పి హెచ్ సి ల ముందు ధర్నాలు, 24న చలో హైదరాబాద్ కు ఆశాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి,టీ వెంకటమ్మ,సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ, బైరం దయానంద్,అవుట రవీందర్ ఆశా యూనియన్ నాయకులు రమావత్ కవిత, కె శైలు, విమల పుష్పలత, ఎస్ జయమ్మ, స్వర్ణ, పార్వతమ్మ, ప్రేమలత, బి.అనూష, ధనలక్ష్మి, కె.సునీత, వీర భద్రమ్మ, మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

# సాయి సిద్ధార్థ పాఠశాలలో ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**దేవరకొండ మార్చ్ 19, (వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాయి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వాళ్లు ఎదుర్కొన్నటువంటి మంచి, చెడులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రెస్పాండెంట్ సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టు అని తెలిపారు. పరీక్షలు మంచిగా రాసి




మంచి ఫలితాలు పొందాలని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటివరకు మిమ్ములను ఉపాధ్యాయులు తిట్టినా, దండించిన అది మీ భవిష్యత్తు కొరకు అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు డాన్స్ చేస్తూ ఆనందింప చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్రావు ఉపాధ్యాయులు రాజు, ప్రసాదు, దుర్గాశంకర్, రమేష్, కిరణ్, రోని, సఫియా, రాణి, రేఖ, శశిరేఖ, మమత, శమీన, తదితర ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## లింగోజిగూడెం స్మశాన వాటికను పరిరక్షించాలి

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల మున్సిపాలిటీలోని ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరు బాటలో భాగంగా లింగోజిగూడెం గ్రామంలో స్మశాన వాటిక కు ప్రహరీ గోడను నిర్మించి అంత్యక్రియలు జరపడానికి స్మశాన వాటికను నిర్మించి స్థానాల గదులు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ అన్నారు సిపిఎం పోరు బాటలో లింగోజిగూడ గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గోశిక కరుణాకర్ గ్రామంలోని సమస్యలు తెలుసుకుంటూ సర్వే నిర్వహించడం జరిగింది లింగోజిగూడెంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి డ్రైనేజీని నిర్మించాలని లింగోజిగూడెంలో అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మున్సిపల్ నాయకులు పర్నే ధర్మారెడ్డి భావన్లపల్లి స్వామి పద్మ తూర్పునూరు వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు, బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో పరీక్ష ప్యాడ్స్ మార్చి 21న పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు నేలపట్ల జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించి చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్స్‌ను విద్యార్థులకు అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పరీక్షలు అంటే భయంతో కాదు ఇష్టంతో రాయాలని పరీక్షలో మంచి ఫలితాలు సాధించి మన గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మీకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని పాలిటెక్నిక్, టి ఎస్ ఆర్ జె సి ఎంట్రెన్స్ టెస్టులు రాసి మంచి ఫలితాలు సాధించి అడ్మిషన్ సీటు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బి.గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీల ఆదాయం రూ. 13.76 లక్షలు

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి డివిజన్ అధికారి ఎం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సిబ్బంది విప్పి లెక్కించారు. 115 రోజులకు గాను రూ. 13,76,523 లు ఆదాయము



సమకూరినట్లుగా దేవాలయం కార్యనిర్వాహన అధికారి ఎస్ మోహన్ బాబు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి తో పాటు ధర్మకర్తలు, అర్చకులు శివప్రసాద్ శర్మ, ఏ సత్తిరెడ్డి, దుర్గ తదితర సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్స్ ను మార్చి 21న పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి ఒక్క సబ్జెక్టులో కానీ ఏ ఒక్క సబ్జెక్టు లో లైనా 10/10 సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేస్తానని పోటీతత్వం ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ పాలిటెక్నిక్, టీఎస్ ఆర్ జె సి ఎంట్రన్స్ టెస్టులు రాసి మంచి ఫలితాలు సాధించి అడ్మిషన్స్ సీటు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి. ఎలిజబెత్, ఉపాధ్యాయులు ఎం. అశోక్, కె. పురుషోత్తం రెడ్డి, పి. సుజన, ఇ. అరుణాలత, హిందూమతి, తేజస్విని విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** రజకుల సంక్షేమానికి మరింతగా బడ్జెట్‌ను పెంచాలని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ ఈరోజు ఒక పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2025-06 సంవత్సర బడ్జెట్‌లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మరియు మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తి జీవనాధారంగా బ్రతికే కుటుంబాలు పేదరికంలో మగ్గుతున్నారు. కావునసంక్షేమానికి మరింత బడ్జెట్ పెంచి ఈ కేటాయింపులను సవరణ చేసి రూ:1000కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇప్పటికే రాష్ట్రంలో 4000రజక సహకార సంఘాలు ఏర్పాటు చేసి ఉన్నాయని వాటన్నిటికీ రుణాల ఇవ్వాలని తెలిపారు. రజక వృత్తిదారులు



సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్నారని వారిని ఆదుకోవడానికి అరకొర బడ్జెట్‌తో సంక్షేమం సాధ్యం కాదని తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం కోరుతుంది.

మారిన వృత్తి పరిస్థితిలో వృత్తిలో వచ్చిన అధునాతన మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబీఘాట్లను మరియు నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్ని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము. వృత్తి పనిలోవృద్ధులు అయిన వాళ్లకి ప్రత్యేక పెన్షన్ స్కీం ఏర్పాటు చేయాలని,సామాజిక దాడులు దౌర్జన్యాలు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

# విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి : సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు

### గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**చిట్యాల, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లి లో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఘనంగా పలికారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గుండ్రాంపల్లి వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారుగా 5000 రూపాయలు విలువచేసే పరీక్ష సామాగ్రిని ఎగ్జామ్ ప్యాడ్ ,పౌచ్, స్కేల్, పెన్స్, పెన్సిల్స్, ఎరేజర్ ,షార్ప్నర్, హాల్ టికెట్ కవర్లు అందజేసి విద్యార్థులకు మంచి మార్కులతో పాస్ కావాలని శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆరేడ్ల వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రంలో ఏ విధంగా మెలగాలో పరీక్షలు ఎలా రాయాలో అనేక మెలుకువలు చెబుతూ, మీరు మీ తల్లిదండ్రులకు ,మీ




పాఠశాలకు ,మీకు చదువు నేర్పిన గురువులకు ,మీ గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వారి సబ్జెక్టులకు సంబంధించిన అనేక మేలుకువలు చెప్పి సులువుగా అత్యధిక మార్కులు సాధించే విధంగా అనేక విషయాలు చెప్పారు. అదేవిధంగా 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసులు, ఎం అండాలు, పి వెంకట్ రావు ,అఫ్జల్ షరీఫ్ వి పద్మ ,జి రామ్ రెడ్డి, ఎస్ వెంకటరమణ ,వై నరసింహ, పి రేణుక మరియు 9వ తరగతి, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు అందరికీ శాలువాతో సన్మానాలు చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులే

### - ఎండి జహంగీర్, ? సిపిఎం జిల్లా కార్యదర్శి

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** 2025- 26 రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లకు పైగా నిధులతో ప్రతిపాదన పెట్టారు దీనికి సవరించాల్సిందిగా సిపిఎం డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు అరకుర నిధుల కేటాయించారని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. జిల్లాకు



జీవనాధారమైన బస్వాపురం రిజర్వాయర్ గంధమల్ల రిజర్వాయర్ మూసీ ప్రక్షాళన ఈ అంశాలపై సమగ్రమైన నిధుల కేటాయింపు లేదు. మూసి ప్రక్షాళన పైభాగం తప్ప జిల్లా పరిధిలో ఎస్టిపి నిర్మాణంపై ప్రకటన లేదు ప్రజా పోరాటాల ఫలితంగా బడ్జెట్లో పెట్టిన బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి కాలువల నిధుల విషయంలో ఊరట కలిగిస్తుంది. జిల్లా కేంద్రంలో పీజీ మరియు డిగ్రీ కళాశాల, చౌటుప్పల ప్రాంతంలో డిగ్రీ కళాశాల పై ఎలాంటి కేటాయింపులు లేవని గతం కన్నా విద్యారంగానికి రెండు శాతం తక్కువ నిధులు కేటాయించారని, 30% నిధులు కేటాయిస్తే తప్ప విద్యారంగానికి న్యాయం జరగదని వారు అన్నారు. ప్రైవేట్ రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు బడ్జెట్ ఉంది అని వారన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలకు 2500 కూతురు పెళ్లికి తులం బంగారం పెన్షన్ల పెంపుపై దాటవేశారు సామాజిక తరగతుల కేటాయింపులు ఈ బడ్జెట్ అనుకూలంగా ఉన్నాయి. బిసి మైనార్టీ డిక్లరేషన్ కు ఈ ఈ ప్రభుత్వం కట్టుబడి లేదని బడ్జెట్ సూచిస్తుందని వారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమగ్రంగా చర్చించి సవరించాలని వారు డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం

**చౌటుప్పల్, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమచిత న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లోని జాతీయ రహదారిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదం చేయడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఎన్నికల హామీలో భాగంగా మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదించి మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. గత ప్రభుత్వం తుంగలో తొక్కిన కార్పొరేషన్ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఒక దృఢ సంకల్పంతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించి నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి నరసింహ, వలీకి దిలీప్, దొడ్డి శివశంకర్, చింతల రాజు, నెల్ల గణేష్, గట్టు సాయి సుందర్, పబ్బతి వెంకటేశం, చింతల శివప్రసాద్, ఆవుల రాజు, సామకూర మధు, కేతరాజు శ్రీకాంత్, రాచకొండ ప్రవీణ్,



సమీర్, ఐతరాజు శ్రీకాంత్ పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా చేసిన ఆలు పెరగని పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత లభించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేది లింగస్వామి మాదిగ అన్నారు. చౌటుప్పల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వర్గీకరణ సాధించిన మందకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ దేవేందర్, ఊదరి వెంకటేష్ మహాజన్, పస్తం గంగారాములు, బొడ్డు శ్రావణ్ కుమార్, ఊదరి నరసింహ, దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిసాన్ మోర్చా పొలంబాట... అన్నదాతలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

### - గోలి మధుసూదన్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు

**చిట్యాల, మార్చి 19(వార్తా వేదిక సూర్య):** చిట్యాల రెవిన్యూ మండల పరిధిలోని శివనేని గూడెం గ్రామంలో ఎండిన వరి పొలాలను బిజెపి కిసాన్ మోర్చా పొలంబాట కార్యక్రమంలో భాగంగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయి నీళ్లు లేక పంట పొలాలు పూర్తిగా ఎండిపోయి నష్టపోయినటువంటి అన్నదాతలను గుర్తించి వారికి ఎకరానికి 30 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లించి వెంటనే ఆదుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని ఈ రాష్ట్రంలో ప్రవేశ పెట్టకపోవడం వల్ల పంటలు నష్టపోయిన రైతాంగానికి తీవ్రంగా నష్టం వాటిల్లింది వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన ను ఈ రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

చిట్యాల మండలంలో సాగునీరు అందించే పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి




పల్లె కాలువలను సత్వరమే పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

పంటలు నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ, అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి నష్టపోయిన వరి వంటలను పరిశీలించి అంచనా వేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతాంగానికి నష్టపరిహారం అందించే విధంగా తక్షణ చర్య చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పురపాలక పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకల్ అసెంబ్లీ ఇన్చార్జి నకరికంటి మొగులయ్య , కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహలింగం యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,మండల వెంకన్న, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి,చికిలం మెట్ల అశోక్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి,మాస శ్రీనివాస్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్,అంశల అనిల్ కుమార్, పల్లె వెంకన్న గౌడ్, చంద్రారెడ్డి,ధామరోజు నాగరాజు,కన్నెబోయిన మురళీకృష్ణ, రైతులు మల్లె బోయిన సత్తయ్య,కొమిరెల్లి మల్లారెడ్డి,కోమిరెల్లి మహాలింగారెడ్డి, కొమిరెల్లి వెంకటరెడ్డి, దాదే మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉత్తమ పాఠశాల నిలిపేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలి

**మోత్కూరు, మార్చి 19(వార్త వేదిక సూర్య):** విద్యార్థులు ధైర్యంగా ఉండి ప్రశాంతమైన ఆలోచనలతో పదోతరగతి పరీక్షలు వ్రాసి జిల్లాలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల "ను ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు కమిటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహృదయంతో ఇచ్చే ధాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్ రెడ్డి రెడ్ క్రాస్



సొసైటీ మోత్కూరు కమిటీ అధ్యక్షులు ఓ.సత్యనాథ్ ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్ ఉపాధ్యక్షులు ముప్పా వెంకట్ రెడ్డి కోశాధికారి బుస్సా రవి డైరెక్టర్లు ఎస్. ఎన్ .చారి, అహ్మద్ ఉపాధ్యాయులు దేవినేని



ఆరవిందరాయుడు, ఇండ్ల రాంప్రసాద్, బత్తిని రామకృష్ణ తొర్ర ఉప్పలయ్య, లలిత కుమారి మంజుల జినుకల ప్రవీణ్ ,సుధీర్ కుమార్ , కె.శ్రీనివాస్, స్వప్న జయశ్రీ, రవీందర్ రెడ్డి ,విమలమ్మ వెంకటరమణ ,వెంకటాచారి రవికుమార్ ,వెంకటేశ్వర్లు, శేషు శంకర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎవడే సుబ్రహ్మణ్యం' ఇప్పటికీ
# రెలెవెంట్ మూవీ- నాగ్ అశ్విన్



'ఎవడే సుబ్రహ్మణ్యం' ఒక లవ్ ఎటాచ్మెంట్ వున్న అరుదైన సినిమా. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్ గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలవెంట్ గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాకి ఇప్పుడు ఇంకా ఇంపార్టెన్స్ పెరిగింది. రీరిలీజ్ లో సినిమాని ఎంతమంది చూస్తారో అందులో టెన్ పెర్సెంట్ ఆడియన్స్ బెటర్ గా ఫీల్ అయితే, ఒక చిన్న పాజిటివిటీ సినిమా వాళ్లకి ఇస్తే థట్స్ గ్రేట్'అన్నారు విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్. నేచురల్ స్టార్ నాని హీరోగా, విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'ఎవడే సుబ్రహ్మణ్యం'. విజయ్ దేవరకొండ, మాళవిక నాయర్, రీతు వర్మ కీలక పాత్రల పోషించారు. స్వప్న సినిమా బ్యానర్ పై స్వప్న దత్, ప్రియాంక దత్ నిర్మించిన ఈ సినిమా పదేళ్ళు పూర్తి చేసుకుంది. ఎవడే సుబ్రహ్మణ్యం 10 ఇయర్స్ సెలబ్రేషన్స్ లో భాగంగా మార్చి 21న సినిమాని గ్రాండ్ గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. చాలా పెద్ద సినిమాలు, బ్లాక్ బస్టర్లు రావచ్చు. కానీ కొన్ని సినిమాలు తోనే ఒక లవ్, అటాచ్మెంట్ ఉంటుంది. తెలుగు ఫిలిం హిస్టరీలో నాకు ఒక మూడు, నాలుగు సినిమాలు అలా ఉంటాయి. ఎవరైనా ఫ్యాన్స్ కనిపించినప్పుడు, సినిమా గురించి మాట్లాడినప్పుడు అలాంటి లవ్ అటాచ్మెంట్ ఉన్న సినిమా 'ఎవడే సుబ్రహ్మణ్యం' అనిపిస్తుంది.

పదేళ్ల క్రితం ఈ సినిమా రిలీజ్ అయినప్పుడు అదొక చిన్న రిలీజ్ అనే చెప్పాలి. అందరం కొత్త వాళ్ళం. నా ఫస్ట్ ఫిల్మ్. స్వప్న, ప్రియాంక కూడా అప్పుడప్పుడే వచ్చారు. నాని ఇంత మ్యాసీవ్ అవ్వలేదు. విజయ్ దేవరకొండ డెబ్యు. ఆ సమ్మర్ మంత్ లో బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్స్ ఉన్నాయి. ఈ సినిమా హిట్ అయింది. బాగా ఆడింది. వర్డ్ ఆఫ్ మౌత్ బాగుంది కానీ ఇప్పుడు రిలీజ్ అయితే వచ్చినంత రీచ్ అప్పుడు వచ్చిందని అనుకోవడం లేదు. ఒక పదేళ్ళ తర్వాత ఈ జనరేషన్ వాళ్లు కూడా ఈ సినిమాను చూసి ఎంతో కొంత బెనిఫిట్ పొందుతారనే ఆలోచన ఎప్పటినుంచో ఉండేది. ఎందుకంటే అప్పటికి ఇప్పటికీ ప్రపంచమే మారలేదు. సుబ్బు ఇంకా పవర్ఫుల్ అయ్యాడనిపిస్తుంది. మనం ఇంకా అదే టార్గెట్స్ వైపు పరిగెడుతున్నాం. అవే గోల్స్ వెనుక పరిగెడుతున్నాం. పదేళ్లకు ముందు ఎంత రెలెవెంట్ గా ఉండేదో ఇప్పటికీ సినిమా అంతే రెలవెంట్ గా ఉంటుందని భావిస్తున్నాను. సినిమాని ఇప్పుడు మరింతమంది ఎక్స్పీరియన్స్ చేస్తారని భావిస్తున్నాను. ఇంద్ర రీరిలీజ్ కి ఎంత సపోర్ట్ చేశారో ఈ సినిమాకి కూడా అలాంటి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. థాంక్యూ'అన్నారు.



# ముగ్గురు భామలతో 'రాజాసాబ్'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. మారుతి మార్క్ కామెడీ ఎంటర్ టైనర్ ఇది. ఇంకా ఈ సినిమా ఆన్ సెట్స్ లోనే ఉంది. షూటింగ్ క్లైమాక్స్‌లో ఉంది. ఇందులో ప్రభాస్‌కి జోడీగా ముగ్గురు భామలు నటిస్తున్నారు. నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిధి కుమార్ నటిస్తున్నారు. తాజాగా ఈ ముగ్గురి మధ్యలో ప్రభాస్‌తో ఓ రొమాంటిక్ సాంగ్ కూడా ఉంటుందని తెలుస్తోంది. పాటలకు సంబంధించిన అప్ డేట్ సంగీత దర్శకుడు థమన్ అందించాడు. ప్రభాస్ పై ఓ స్పెషల్ ఇంట్రో సాంగ్ ఉంటుంది. అలాగే ఓ మెలోడీ సాంగ తో పాటు లవ్ బుల్ సాంగ్, స్పెషల్ ఐటం నెంబర్ కూడా ఉంటుంది. ఈ ముడింటిలో డార్లింగ్ కనిపిస్తారు. ప్రభాస్ చాలా రోజుల తర్వాత ఓ కమర్శియల్ సాంగ్‌లో కనిపిస్తారు. అది ఎంతో ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. ముగ్గురు హీరోయిన్లతో ప్రభాస్ నటించే సాంగ్ హైలైట్ గా ఉంటుంది. ఇకపై పాటల చిత్రీకరణ ఉంటుంది. అనంతరం ఒక్కో పాటను రిలీజ్ చేస్తాం- అన్నారు. థమన్ అప్ డేట్ తో రాజాసాబ్ రిలీజ్ ఇంకా చాలా సమయం పట్టే అవకాశం కనిపిస్తుంది. ఈ చిత్రాన్ని ముందుగా ఏప్రిల్ లో రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అది జరిగేలా లేదు. షూటింగ్ సహా పాటల చిత్రీకరణ ఇంకా పెండింగ్ లోనే ఉంది. ప్రభాస్ రాజాసాబ్ షూటింగ్ తో పాటు ఫౌజీ షూటింగ్‌కి కూడా ఏకకాలంలో హాజరవ్వడంతో పూర్తి చేయలేకపోతున్నారు. అయితే మే నుంచి కల్కి రెండవ భాగం షూటింగ్ కూడా మొదలవుతుంది. జూన్ నుంచి ప్రభాస్ ఆ సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొంటారు.

## మరో బిగ్ ఆఫర్‌తో
# కయాదు



కోలీవుడ్ స్టార్ శింబు సోలో గా సినిమాలు చేస్తూనే స్టార్ హీరోల చిత్రాల్లోనూ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది మాత్రం ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. ప్రస్తుతం కమల్ హాసన్ తో కలిసి థగ్ లైఫ్‌లో నటిస్తున్నాడు. అధికారికంగా చేతిలో ఉంది ఈ సినిమా ఒక్కటే. ఈనేపథ్యంలో తాజాగా శింబు 49వ చిత్రం ఖరారైంది. పార్కింగ్- ఫేం రామ్ కుమార్ బాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దావన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. ఇది ఒక డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కుతోందని చిత్ర వర్గాలు అంటున్నాయి. ఇందులో హీరోయిన్ గా డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ని ఎంపిక చేసారు. దీంతో అమ్మడికిది బిగ్ ఛాన్స్ గా మారింది. డ్రాగన్ విజయంతో కోలీవుడ్ సహా టాలీవుడ్ లో సంచలనమైన సంగతి తెలిసిందే. అందం.. అభినయం బోల్డ్ అప్పిరియన్స్ తో ఇప్పటికే యువత అటెన్షన్ డ్రా చేసింది. ఇంటర్నెట్ సంచలనంగా మారింది. సోషల్ మీడియాలో హాట్ ఫోటోలతో హీటెక్కిస్తుంది. దీంతో ఇప్పటికే రెండు తెలుగు సినిమాలకు కూడా సైన్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. ఆ రెండు డ్రాగన్ తర్వాత వచ్చిన అవకాశాలే. తాజాగా శింబు సినిమాలో ఛాన్స్ రావడంతో? కయాదు కెరీర్ టర్నింగ్ ఛాన్స్ గా మారే అవకాశం లేకపోలేదు. శింబుతో హీరోయిన్ గా చేసిన భామలు కాలక్రమంలో అగ్ర హీరోయిన్లుగా ఎదిగారు. ఈ నేపథ్యంలో కయాదు కూడా ఆ రేంజ్ కి చేరుకోవాలని నెటి జనులు కోరుకుంటున్నారు. కయాదు లోహర్ తెలుగులో మూడు ఏళ్ల క్రితమే శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన -అల్లూరిలో నటించింది.

## 'పెళ్లి కాని ప్రసాద్' ప్రేక్షకులని నవ్వించడానికి చేసిన సినిమా- హీరో సప్తగిరి



సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో సప్తగిరి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

### పెళ్ళికాని ప్రసాద్ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?

సప్తగిరి ఎక్స్ ప్రెస్, సప్తగిరి ఎల్.ఎల్.బి, వజ్ర మకుట దర గోవిందా.. ఈ మూడు సినిమాలు కమర్షియల్ జోనర్ లో మెప్పించే చిత్రాలు చేశాను. ప్రజలు 100% ఆదరించారు. ఫన్ జోనర్‌లో కామెడీకి మంచి స్కోప్ ఉండే ఒక క్యారెక్టర్ చేయాలనుకున్నాను. అలాంటి సమయంలో పెళ్లి కాని ప్రసాద్ కథ వచ్చింది. స్క్రిప్ట్ విన్నాను చాలా నచ్చింది. డైరెక్టర్ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నవ్వించాడు. అప్పుడే సినిమా డెఫినెట్‌గా వర్కౌట్ అవుతుందని నమ్మకం వచ్చింది. చిన్నచిన్న డౌట్స్ ఉంటే మారుతి గారి వద్దకి తీసుకువెళ్లి వినిపించాము. ఆయన విని చాలా బాగుందని చెప్పి ఫస్ట్ కాపీ తో రమ్మని చెప్పారు. ఫస్ట్ కాఫీ తీసుకెళ్లి మారుతి గారి ఇంట్లోనే హోమ్ థియేటర్‌లో చూశాం .ఆయన సినిమా చూసి చాలా అప్రిషియేట్ చేశారు. సరైన దారిలో సినిమాని తీసుకెళ్లారని అభినందించారు. అలా మీ ముందుకు వస్తున్నాం.

### టైటిల్ సెలక్షన్ ఎవరిది?

డైరెక్టర్‌ది. వెంకటేష్ కెరీర్‌లో ఐకానిక్ క్యారెక్టర్ పెళ్లి కాని ప్రసాదు. ఈ కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్. ఆ టైటిల్ వెయిట్ ని కాపాడేలా ఉంటుంది సినిమా. ఎంటర్‌టైన్మెంట్ చాలా అద్భుతంగా వర్కౌట్ అయింది.

### ఎస్వీసీ రిలీజ్ గురించి ?

అనిల్ అన్నకి థాంక్స్ చెప్తున్నాను. శిరీష్ .సి ఈ సినిమా చూసి మమ్మల్ని అభినందించారు. ఈ సినిమాని ఎస్విసిలో రిలీజ్ చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. నా కెరియర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా దిల్ రాజు బ్యానర్ లోనే మొదలైంది. వాళ్ళు కంటెంట్ నచ్చితేనే సినిమాని రిలీజ్ చేస్తారు. మా సినిమా రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ప్రభాస్, వెంకటేష్, దిల్ రాజు, శిరీష్, మారుతి అన్న, అనిల్ రావిపూడి అన్న అందరూ చాలా హెల్ప్ చేశారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను.

### డైరెక్టర్ అభిలాష్ గురించి?

అభిలాష్ చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. తను స్క్రిప్ట్ చెప్పినప్పుడే 70% డైలాగ్ వెర్షన్ తో చెప్పాడు. ఒక కమెడియన్ ని నవ్వించడం అంత ఈజీ కాదు. కానీ అభిలాష్ ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఆ హ్యూమర్ స్క్రీన్ పైకి వచ్చింది ఖచ్చితంగా ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

### ట్రైలర్ చూపించిన శాసనాల గ్రంథం గురించి చెప్పండి?

ఇది చాలా ఫన్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్. శాసనాల గ్రంథంలో కట్నాల గురించి తాత ముత్తాతల నుంచి ఆ గ్రంథంలో పొందుపరిచి ఉంటారు. కట్నం తీసుకోవడంలోని రూల్స్ రెగ్యులేషన్స్ ఆ గ్రంథంలో ఉంటాయి. అందులో ఉన్న రూల్స్ ప్రకారం కట్నం వస్తేనే పెళ్లి జరుగుతుంది. ఈ విషయంలో ఫాదర్ సన్ కాన్ఫ్లిక్ట్ ఆసక్తికరంగా వుంటుంది.

### హీరోయిన్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

హీరోని క్యారెక్టర్ ఇందులో చాలా డామినేటింగ్ ఉంటుంది. మా ఇద్దరి స్క్రీన్ స్పెషల్ ఈక్వల్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ సైడ్ నుంచి ఇందులో చాలా మంచి హ్యూమర్ జనరేట్ అవుతుంది.

### మిమ్మల్ని జూనియర్ పెళ్లికాని ప్రసాద్ అని పిలిచే ఛాన్స్ ఉందా?

అలా జరిగితే చాలా ఆనందంగా ఉంటుంది. ఇప్పటికే కొంతమంది పెళ్లి కాని ప్రసాద్ అని పిలుస్తున్నారు. పబ్లిసిటీ బాగా రీచ్ అయింది. వెంకటేష్ సీన్స్ చూసి కంటెంట్ చాలా పాజిటివ్ గా వుంది హిట్ కొట్టాలని బ్లెస్ చేశారు.

## మార్చ్ 21న 'ఓ అందాల రాక్షసి'
## పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను

దర్శకుడిగా, హీరోగా, సంగీత దర్శకుడిగా, కథకుడిగా షెరాజ్ మెహదీ ఇటు తెలుగు, అటు తమిళ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటూ వస్తున్నారు. షెరాజ్ మెహదీ ప్రస్తుతం తెలుగు ఆడియెన్స్ ముందుకు 'ఓ అందాల రాక్షసి' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా మరోసారి రాబోతున్నారు. ఈ చిత్రంలో షెరాజ్ మెహదీ హీరోగా.. విహాన్షి హెగ్డే, కృతి వర్మలు హీరోయిన్లుగా నటించారు. స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్ మీద సురీందర్ కౌర్ నిర్మాతగా.. తేజిందర్ కౌర్ సహ నిర్మాతగా షేర్ సమర్పణలో 'ఓ అందాల రాక్షసి' చిత్రం రాబోతోంది. మార్చ్ 21న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షెరాజ్ మెహదీ మాట్లాడుతూ .. 'చిన్న చిత్రాల్లో నటించి మాలాంటి వాళ్లకు సపోర్ట్ ఇచ్చిన తమ్మారెడ్డికి థాంక్స్. సినిమా ఇండస్ట్రీలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం. నేను ఇప్పటివరకు ఆ క్రమశిక్షణతోనే సినిమాలు చేస్తూ వచ్చాను. ఇకపై కూడా అలానే చేస్తూ ఉంటాను. ఓ అందాల రాక్షసి సినిమా థియేటర్లోకి రానంతవరకే చిన్న సినిమా. ఒకసారి మా సినిమా థియేటర్ లోకి వచ్చాక దాని రేంజ్ ఏంటో ఆడియన్స్ కి తెలుస్తుంది. టీమ్ అంతా కలిసి ఒక ఫ్యామిలీలా ఈ సినిమాను పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్. మా చిత్రం మార్చి 21న రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు.



## "కాలమేగా కరిగింది" మూవీకి దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ప్రశంసలు



వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను శింగర క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. శింగర మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మరే శివశంకర్ మాట్లాడుతూ - "కాలమేగా కరిగింది" సినిమాకు సపోర్ట్ చేసిన డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ కి, ఆనంద్ దేవరకొండ అన్నకు థ్యాంక్స్. ఆదిత్య మ్యూజిక్ మా పాటలు బాగా రీచ్ అయ్యేలా సపోర్ట్ చేసింది. అచ్చ తెలుగులో చేసిన స్వచ్ఛమైన ప్రేమ కథ ఇది. మీరంతా మా మూవీని ఈ నెల 21న థియేటర్స్ లో చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**